
# అంతరంగం

ఎన్.ఎస్.ఎన్. మూర్తి




రాత్రి రెండో ఆట సినిమా చూసి వచ్చి పడుకున్నాను. మంచి గాఢ నిద్రలో ఉన్నానేమో ఎవరో దభీమని తలుపు కొట్టిన చప్పుడు, ముందుగా ఏదో కల అనుకున్నాను. కాని చప్పుడు ఆగకపోవడంతో లేచి వాచీ చూసుకున్నాను.


తెల్లవారుఝామున నాలుగైంది. ఈ టైమ్‌లో ఎవరు వచ్చారా అని విసుక్కుంటూ తలుపు తీశాను. ఎదురుగా మధ్య వయస్సులో వున్న ఒక మనిషి.

"బాబూ! నీ పేరేమిటి?" అని అడిగాడు.

అసలే నిద్ర చెడిపోయిందన్న బాధతో వున్న నాకు ఈ అసందర్భపు ప్రశ్న చిరాకు పుట్టించింది.

"అస్సలు మీరెవ్వరండీ? తెల్లవారకుండా తలుపు తట్టి నన్ను లేపి నా పేరు అడుగుతున్నారు?" అని విసుగ్గా ప్రశ్నించాను.

## ఆఫీసు పనిలో మెళకువలు



* ఈ రోజు పూర్తి చేయాల్సిన పనుల న్నింటినీ మొదట ఒక పేపర్‌పై రాసి పెట్టుకోవాలి.
* ఆఫీసులో ఒక పని అయిపోయింది. ఈ రోజుకు ఇంకేం పనిలేదు. రేపు వచ్చి చూసుకోవచ్చనే ధోరణిని కట్టిపెట్టాలి.
* మరుసటి రోజు చేయాల్సిన పనులను కూడా ఈ రోజే ప్లాన్ చేసి పెట్టుకోవటం వల్ల తరువాత కష్టంగా ఉండదు.
* ఆఫీసు నుంచి ఇంటికి వెళ్ళే పది నిమిషాల ముందుగానే మీ డెస్క్ అంతా క్లియర్ చేసుకోవాలి.
* వేరు, వేరు అసైన్‌మెంట్లకు వేరు వేరు ఫైల్స్‌ను వాడాలి.
* పెండింగ్‌లో ఉన్నవాటిని వేరుగా ఉంచుకోవాలి. వాటిని క్రమం ప్రకారం చేస్తూ పోవాలి.
* ఏదైనా పనిని మీ బాస్ ఇచ్చినప్పుడు ఆ పని రేపటికి పూర్తి కావాలని చెప్పి వాళ్ళు డెడ్‌లైన్ ఇచ్చినా, ఆ పనికి మీరు కూడా గడువును ఏర్పాటు చేసుకోవాలి. ఇలా చేయటం వల్ల పని వత్తిడి ఉండదు.
* ఇంట్లోనే మీరు ఆ రోజు చేయాల్సిన పనులన్నింటినీ మొదటే నిశ్చయించుకోవటం వల్ల తరువాత గందరగోళం ఉండదు.
* అపాయింట్‌మెంట్స్‌ను మరచిపోకుండా ఉండటానికి ఒక డైరీని వాడాలి. దానిలో మీరు రెన్యువల్ చేయించాల్సినవి, ఆ తేదీలను రాసిపెట్టుకోవటంవల్ల వాటిని మర్చిపోయే సమస్య ఉండదు.
* వాటిలో పిల్లల టర్మ్ ఫీజుల తేదీలు, టెలిఫోన్ బిల్లులు, కరెంట్ బిల్లులు వంటివి నోట్ చేసుకోవాలి.

**- డి. చందూవంశీ**

"అసలు మీకేం కావాలి?"

"కోప్పడకు నాయనా! ఒక చెంబుతో మంచినీళ్ళు ఇస్తావేమోనని నిన్ను లేపాను!"

"సమయం సందర్భం ఉండొద్దుటండీ దేనికైనా? ఏదీ కాని వేళ నన్ను లేపి, నా నిద్ర పాడుచేసి మంచినీళ్ళు కావాలని అడుగుతున్నారా? అస్సలు మీరెవ్వరండీ?"

దానికి ఆయన "మేము పక్కవాటాలో అద్దెకు దిగినవాళ్ళం. ఇప్పుడే రైలు దిగి వచ్చాము. మా అమ్మాయి దాహంతో గొంతు ఎండిపోతుందంటే నిన్ను లేపాల్సి వచ్చింది. ఏమీ అనుకోకు నాయనా!" అని వాపోయాడు.

శంకరంగారికి నాకు ఆ విధంగా ప్రథమ పరిచయం అయింది. మేము మొట్టమొదటి సారిగా కలుసుకున్న వేళ ఎంత మంచిదోగానీ ఆయనకు నాకూ వయస్సులో దాదాపు ఇరవై ఏళ్ళు పైనే తేడా ఉన్నా మా ఇద్దరి మధ్యా అనురాగంతో కూడిన స్నేహబంధం ఏర్పడింది ఒకటి రెండు నెలల్లోనే.


అవి నేను బెంగుళూరులో సెంట్రల్ గవర్నమెంటులో ఉద్యోగం చేస్తున్న రోజులు. భార్యా పిల్లలు అనే బంధాలు లేకుండా హాయిగా జీవితం గడుపుతున్న సమయం. నా మకాం మల్లేశ్వరంలో. ఇంటి యజమాని ప్రక్క పోర్షన్ అద్దెకిస్తున్నానని చెప్పాడేకానీ, తక్కిన వివరాలు తెలియజేయలేదు. అందుకే శంకరం గారి మీద విసుక్కున్నాను. అసలు విషయం తెలిశాక ఆయనకు క్షమాపణ చెప్పి "మీరు వస్తున్నారని తెలిస్తే కాఫీ చేసి రెడీగా ఉంచేవాడిని" అని నేను అన్నప్పుడు ఆయన ఎంతో సంబరపడిపోయాడు.

తరువాత చాలా కాలం వరకు నేను అన్న మాట జ్ఞాపకం తెచ్చుకుని "ఆ ఒక్క మాట చాలు గోపాలం నీ ఉత్తమ సంస్కారం తెలుసుకోడానికి" అని అంటూ వుండేవాడు.

అనంతపూర్ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తూ, రెండు సంవత్సరాలు లీవ్ తీసుకుని సైన్సు ఇన్‌స్టిట్యూట్‌లో రీసెర్చి చేయడానికి వచ్చాడు. కెమిస్ట్రీలో డాక్టరేటు పట్టా పొందుదామని. ఆయనతో ఆయన ముసలి తల్లి శారదమ్మ, భార్య సీతమ్మ, కూతురు హేమ కూడా వచ్చారు. కొడుకు పెద్ద చదువుల కోసం అమెరికాలో ఉన్నాడని తెలిసింది.

పక్క వాటాలోనే ఉండడంవల్ల శంకరం గారితోనూ, ఆయన కుటుంబ సభ్యులతోనూ ఆప్యాయతతో కూడిన పరిచయం కలగడానికి నాకు ఎంతో టైమ్ పట్టలేదు. క్రమక్రమంగా వారి కుటుంబంలో ఒక మెంబర్‌గా అయిపోయాను. నాకు ఆఫీసులో పని ఎక్కువగా ఉండి రాత్రి ఇంటికి రావడం ఆలస్యమయితే నా భోజనం శంకరంగారింట్లోనే. ఎట్టి పరిస్థితుల్లోనూ నన్ను చెయ్యి కాల్చుకోనిచ్చేవారు కాదు. అన్నంతోపాటు ఆదరణ, ఆప్యాయత కూడా వడ్డించేవారు. శారదమ్మగారైతే నా దగ్గర కూర్చుని కబుర్లు చెప్తూ నేను కడుపునిండా తింటేకానీ ఊరుకునేవారు కాదు.

శంకరంగారి ఉన్నత భావాలు నాకు బాగా నచ్చేవి. ఆయనకు కుల మత వివక్షత అంటే అస్సలు గిట్టేది కాదు. మనుషులంతా భగవంతుని పిల్లలు అనేవారు. సర్వ మానవ





మహీంద్రా అండ్ మహీంద్రా వారు ఇటీవల మార్కెట్‌లోకి ప్రవేశపెట్టిన బొలెరో ఎక్స్.ఎల్. సీటింగ్ కెపాసిటీ 7 నుంచి పది మంది విశాలంగా కూర్చోవచ్చును. నాణ్యత గల డి.ఐ. సూపర్ ఇంజన్ కలిగిన దీని మైలేజీ ఒక లీటర్ డీజిల్‌కు 14 నుంచి 15 కిలోమీటర్లు. కుటుంబ సమేతంగా ప్రయాణం చేయగల ఏకైక బండి బొలెరో ఎక్స్.ఎల్. దీని ధర 4.74 లక్షలు (చెన్నయ్‌లో). చిత్రంలో ఆటోమోటివ్ సెక్టార్ డి.జి.ఎమ్. శ్రీ మలై సహా, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ శ్రీ నళిన్ మెహతాలు ఉన్నారు.

సౌభ్రాతృత్వం ఆయన పరమావధి. ఎవరైనా కొత్త వ్యక్తులు తారసపడితే మాట వరసకు కూడా కులమతాల ప్రస్తావన తెచ్చేవారు కాదు. ఆయన ఎన్నడూ నా కులం గురించి ప్రశ్నించలేదు. నేను చెప్పవలసిన అవసరం కానీ, అవకాశంకానీ రాలేదు.

ఒకరోజు శంకరంగారు పుట్టన్న చెట్టి టౌన్ హాల్‌లో జరిగే సాంఘిక కార్యక్రమానికి వెళ్తూ నన్ను కూడా తీసుకుని వెళ్ళారు. ఆ వేళ మతం పేరిట,కులం పేరిట దేశంలో జరుగుతున్న అన్యాయాలను, ఘోరాలను గూర్చి చర్చ జరుగుతోంది. శంకరంగారు దాంట్లో పాల్గొన్నారు. ఆయన మంచివక్త. దానికి తోడు కవి కూడాను. ఆయన ఉపన్యాసంలో భాగంగా ఒక కవితను వల్లించారు.

“మాలాడైతేనేమిరా మాదిగైతేనేమిరా
మనసు గలవాడే మనిషిరా
మంచి మనుసున్నవాడే మనీషిరా” అని ఆయన పాడినప్పుడు ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో హాలు మార్మోగింది. ఆయన విశాల భావాలకు నేను మనసులోనే జోహారులర్పించాను.

ఒక ఆదివారం నాడు మధ్యాహ్నం నా భోజనం శంకరంగారింట్లోనే. మేమిద్దరం భోజనం చేశాక హాల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నాము. ఉన్నట్లుండి శంకరంగారు అన్నారు “చూడు గోపాలం! మా అమ్మకూ, మా ఆవిడకూ నీ ప్రవర్తన, నీ కలుపుగోలుతనం ఎంతో నచ్చాయి. మా అమ్మ నాతో రోజూ పోరు పెడుతోంది ఆ విషయం గురించి నీతో మాట్లాడమని. ఏమీ లేదు మా అన్నయ్యగారి అమ్మాయికి సంబంధాలు చూస్తున్నారు. ఇంతకీ మీ ఇంటి పేరేమిటి?”

మా ఇంటిపేరు ‘మోతే’వారని చెప్పడంతో శంకరంగారి ముఖ కవళికలు మారాయి.

“అంటే మీరు బ్రాహ్మణులు కారా?” అని ఆశ్చర్యంగా ప్రశ్నించారు.

“కాదండీ! మేము గాంధీగారి ధర్మమా అని హరిజనులమని పిలవబడుతున్నాము”.

“బంగారం వంటి నీ శరీర ఛాయ, నీ వేషభాషలు, నువ్వు రోజూ చేసే పూజా పునస్కారాలు, నీ శుభ్రత నువ్వు అగ్రకుల సంజాతుడవనే భ్రమ కలిగిస్తాయి. అయినా నువ్వెప్పుడు నీ కులం గురించి చెప్పలేదేం?”


“మీరు ఎప్పుడూ అడగలేదు. చెప్పవలసిన అవసరమూ నాకురాలేదు”.

“అది కాదు, కులాల విషయంలో నాకు ఏమీ పట్టింపులేదని నీకు తెలుసుగా. అందుకని ఎప్పుడూ అడగలేదు” అని సంజాయిషీ ఇచ్చారు.

ఇంతలో వంటింట్లో గిన్నెను నేలకేసి కొట్టినట్లు పెద్ద చప్పుడు అవ్వడంతో “సరే గోపాలం తక్కిన విషయాలు రేపు మాట్లాడుకుందాంలే” అనంటూ వంటింట్లోకి హడావిడిగా వెళ్ళారు. నాకు అర్జెంటు పని ఉండడం వల్ల మరునాడు సాయంత్రం మళ్ళీ వద్దామనే ఉద్దేశ్యంతో ఇంటికి వెళ్ళిపోయాను.

మరునాటి సాయంత్రం అనుకున్న ప్రకారం శంకరంగారి ఇంటికి బయలుదేరాను. వారి ఇంటి గుమ్మం చేరేటప్పటికి శాంతమ్మగారిమాటలు వినపడ్డాయి. “ఆ కులం తక్కువవాడిని ఇంట్లో అడుగు పెట్టనీయకు హేమా!” అని ముసలావిడ పెద్ద గొంతుతో అరుస్తోంది. వెంటనే హేమ దభాలున వీధి తలుపు మూసేసింది. శంకరంగారు ఇంట్లో లేనట్లున్నారు. తిరుగుముఖం పట్టడం తప్ప నాకు వేరే మార్గం లేకపోయింది.

మరునాడు శంకరంగారే మా ఇంటికి వచ్చారు. జరిగినదానికి నన్ను చేతులు పట్టుకుని క్షమాపణ కోరారు. పెద్దవారు అలా చెయ్యకూడదని నేను చెప్తున్నా చాలాసేపటి వరకు చేతులు వదల్లేదు. తన తల్లికి మహా ఆచారమని, కులానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని, పూర్వాచార పరాయణురాలని, ఆమెను ఈ వయసులో మార్చడం అసంభవ



మని వాపోయారు.

"చూడు గోపాలం! నాకు ఈ కులం మతం పట్టింపులు ఏమీ లేవన్న సంగతి నీకు బాగా తెలుసును. కానీ, మా అమ్మకు, మా అన్నయ్యకు ఈ పట్టింపు ఎక్కువ. అగ్రకులం వారు తప్ప తక్కినవాళ్ళు తమకు సరితూగరని నమ్మే కుసంస్కృతి వాళ్ళది. ఈ నీచమైన భావన తరతరాల నుండి ఈ ఛాందసుల నరనరాలలోనూ పాతుకునిపోయి ఉంది. వీళ్ళను మానవమాత్రులు మార్చలేరు. ఆ నీచ భావాలు వాళ్ళు మంటలో కలిసినప్పుడే పోతాయి" అని అంటూ చాలా బాధపడ్డారు.

శాంతమ్మగారి మాటలకుగానీ, వారి ప్రవర్తనకు గానీ నేను ఏమీ బాధపడలేదని, సనాతన సంస్కారాన్ని గౌరవించే హక్కును ఆమెకు మనం కాదనలేమని చెప్పి శంకరం గారు నాకు జరిగిన అవమానం గురించి పడుతున్న బాధను తగ్గించటానికి ప్రయత్నం చేశాను.

మరునాడు ఉదయం నేను నా జీపులో ఆఫీసుకు వెళ్తున్నప్పుడు చేతితో పుస్తకాలు పట్టుకుని హేమ నా జీపును ఆపమని సైగ చేసింది. డ్రైవరు జీపును ఆపుచేసిన తరువాత నేను జీపు దిగి "ఏమిటి విషయం హేమా?" అని ప్రశ్నించేటప్పటికి కళ్ళల్లో నీరు నింపుకుని వచ్చే ఏడుపుని ఆపుకుంటూ "గోపాలంగారూ! మీరు నన్ను అపార్థం చేసుకోకండి. మా బామ్మకు భయపడి మొన్న అంత సంస్కార విహీనంగా ప్రవర్తించి మీ మనసును బాధ పెట్టాను. అప్పటి నుంచి మనస్సులో భరించ రాని వేదన అనుభవిస్తున్నాను. మీరు నా తప్పును మన్నించి క్షమించానంటేగానీ నాకు మనశ్శాంతి ఉండదు" అని అంటూ ఉద్వేగంతో మాట్లాడింది.


"హేమా! నేనేమీ బాధపడలేదు. ఆ విషయంలో నువ్వు ఏవేవో ఊహించుకుని బాదపడవద్దు. నువ్వు ఉన్నత భావాలు కలిగిన శంకరంగారి కూతురువి. పైగా ఎమ్.ఎస్.సి. చదువుతున్నావు. స్వతహాగా నీకు విశాల భావాలే ఉంటాయి. అది తెలుసు" అని అంటూ ఆమెను ఓదార్చి మామూలు మనిషిని చెయ్యడానికి కొంత సమయం పట్టింది.

"గోపాలంగారూ! మీరు నన్ను అపార్థం చేసుకోనందుకు చాలా థ్యాంక్స్. మొన్న జరిగిన సంఘటన వల్ల మీరు మా ఇంటికి రాక పోయినా, నేనే మీ ఇంటికి వస్తాను" అని చెప్తూ నా దగ్గర సెలవు తీసుకుంది హేమ.

మర్నాటి నుంచి హేమ ప్రతిరోజూ సాయంత్రం మా ఇంటికి రావడం మొదలు పెట్టింది. నేను ఆఫీసు నుండి తిరిగి వచ్చిన పావుగంటకల్లా మా ఇంటి ముందు ప్రత్యక్ష మయ్యేది. బహుశా వాళ్ళ ఇంటి కిటికీలో నుంచి నా జీపును చూసేది అనుకుంటాను. నేను ఆఫీసు నుండి రావడం ఆలస్యం అయినా, అనుకున్నదానికన్నా ముందు ఇంటికి చేరినా పది పదిహేను నిమిషాల్లో మా ఇల్లు చేరేది. ముందు రెండు మూడు రోజులు, బ్రహ్మచారి నైన నా ఇల్లు సరిగాలేదని, ఎక్కడ ఉండాల్సిన సామాను అక్కడ లేదని ఇంటిని సర్దడంలో మునిగిపోయింది. హేమలో నాకు నచ్చిన గుణం ఎప్పుడూ సంతోషంగా కిలకిలా నవ్వడం. హేమ నవ్వితే నిజంగానే నవరత్నాలు రాలేవి. ఆమె నవ్వు అయినా, మందహాసం అయినా ఆమె అందమైన మొహానికి మరింత వెలుగునిచ్చేవి. అప్పుడు ఆమె మొహంవైపే చూడబుద్ధి వేసేది నాకు. అప్పుడప్పుడు నేను ఆఫీసులో పని వలన అలసినట్లు కనబడితే తనే వంట చేసేది. హేమకు దేవుడిచ్చిన వరం ఆమె శ్రావ్యమైన గొంతుక. ప్రతి సాయంత్రం ఏదో ఒక పాట పాడేది. ముఖ్యంగా వెంకటేశ్వర స్వామి మీద భక్తిపాటలు హేమ పాడుతుంటే నా తనువు పులకరించేది. ఆనందంతో నేను

## అదీ పులక్కే!

హాలీవుడ్ జేమ్సుబాండ్ చిత్రాల హీరోతో సినిమా అనగానే ఎగిరిగంతేసిన ఐశ్వర్యా రాయ్‌కి ఇప్పుడు నిరాశే మిగిలిందట! సినిమాలో ఉండే శృంగార సన్నివేశాల్లోనూ నటించమని ఆ చిత్ర నిర్మాతలు ఐశ్వర్యా రాయ్‌ని అడిగారు. అయితే శృంగార సన్నివేశాల్లో మాత్రం తనకు బదులుగా తన డూప్‌ని పెట్టుకోమని ఐశ్వర్యారాయ్ ఆ నిర్మాతలని ఎంతగా అడిగినా కుదరదన్నారట పాపం! దాంతో ఆ సినిమాలో ఐశ్వర్యారాయ్‌కి అవకాశం లేకుండాపోయింది. ఇటీవల ఐశ్వర్యారాయ్ సినిమాలు ఒక్కొక్కటిగా క్యాన్సిల్ అయిపోతూ వస్తున్నాయి. వాటికి ఇదీ తోడయిందట పాపం!





## బుల్లి తెరపై శ్రీదేవి!

శ్రీదేవి ఇప్పుడు బుల్లితెరపై కనిపించబోతోంది. సహారా ఛానల్ వాళ్ళు కరిష్మాకపూర్‌ని పెట్టి తీసిన సీరియల్ ఏమాత్రం ప్రజలను ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు శ్రీదేవి టైటిల్ రోల్ పోషిస్తున్న 'మాలిని అయ్యర్' సీరియల్ తీస్తున్నారట. ఈ సీరియల్‌కి శ్రీదేవి భర్త బోనీకపూరే నిర్మాతగా వ్యవహరిస్తున్నాడట.

తన్మయుడనయేవాడిని. మా ఆఫీసులో ఏ ఫంక్షన్ అయినా, తను కూడా నాతో ఫంక్షన్‌కు వచ్చేది. కార్యక్రమం మొదలుపెట్టే ముందు ప్రార్థనా గీతం పాడే బాధ్యత తన మీద వేసుకునేది.

ఒక నెల గడిచేటప్పటికి నాకు తెలియ కుండానే నాలో ఒక ఏదో తెలియని భావన ఏర్పడింది. హేమ రావడం ఐదు నిమిషాలు ఆలస్యమయితే ఏదో ఆందోళన నాలో బయలుదేరేది. గుండె కొద్దిగా బరువెక్కేది. గుమ్మం దగ్గర నిలబడి ఎదురుచూస్తూ ఉండేవాడిని. నవ్వు మొహంతో హేమ కనబడగానే వర్ణించలేని ఆనందం నాలో వెల్లుబికేది. ఈ విషయం ఒకసారి నేను హేమతో అంటే "కొంపతీసి మీరు నన్ను ప్రేమించటం లేదు కదా!" అని వేళాకోళం చేసి పెద్ద నవ్వు నవ్వింది.

మా ఇంట్లోకి కావాల్సిన సరుకులు మొదలైనవి, కూరలు అప్పుడప్పుడు తనే కొని తెచ్చేది. ఇల్లు శుభ్రంగా ఉంచేది. వంట చేసేది, ఆఖరుకు నా పడకగదిలోని మంచం మీద దుప్పట్లు కూడా మార్చేది. "ఎందుకు హేమా నా కోసం ఇంత కష్టపడుతున్నావు?" అని ఒక సాయంత్రం అడిగాను. దానికి హేమ ఇచ్చిన సమాధానం నాలో కొత్త కొత్త ఆలోచనలను రేకెత్తించింది. "నేను ఎప్పుడూ మీ సాన్నిధ్యంలోనే ఉండి మీకు ఇలాగే సాయపడాలని కోరుకుంటాను. దానివల్ల నాకు అపరిమితమైన ఆనందం కలుగుతుంది".

కాలం ఎప్పుడూ ఒకలా ఉండదు. ప్రయాణంలో ఎత్తుపల్లాలు లాగ మనిషి జీవితంలో కష్టసుఖాలు సహజం. ఒకనాడు సాయంత్రం నేను ఆఫీసు నుండి తిరిగి వస్తున్నాను. జీపు మల్లేశ్వరం పద్దెనిమిదవ క్రాసు చేరుకుంటోంది. అంతలో రోడ్డు మీద పడి వున్న ఒక వ్యక్తి చుట్టూ జనం గుంపుగా చేరి హడావిడిగా ఉన్నారు. దారిన పోయే ఒకతన్ని ఏమయిందని అడిగితే ఒక కారు వేగంగా వచ్చి గుద్దేసి ఆగకుండా పోయిందని, అతని తలకు పెద్ద గాయమై బాగా రక్తం కారిందని చెప్పాడు.

వెంటనే జీపు దిగి చూద్దునుగదా శంకరం గారు స్పృహ లేకుండా రక్తం మడుగులో పడి ఉన్నారు. వెంటనే ఇద్దరు ముగ్గురు ప్రేక్షకుల సహాయంతో శంకరంగారిని జీపులో పడుకోబెట్టి విక్టోరియా హాస్పిటల్‌కు తీసుకుని వెళ్ళి అక్కడ ఎమర్జెన్సీ వార్డులో చేర్చి, పోలీసులకు, శంకరంగారింటికి ఫోన్ చేశాను. పోలీసులు శరవేగంతో వచ్చి వాళ్ళ పనిలో నిమగ్నమయ్యారు. వార్డు దగ్గర డాక్టర్ నా రాకకోసం ఎదురు చూస్తున్నాడు. ఆయన చెప్పినది విని నా గుండె బరువెక్కింది. శంకరం గారికి తలకు తగిలిన బలమైన గాయం వల్ల చాలా రక్తం పోయిందని, ఆపరేషన్ చెయ్యా లని, పరిస్థితి చూస్తే సీరియస్‌గా ఉన్నదని చెప్పాడు. శంకరంగారి ఆత్మబంధువులకు కబురు పెట్టమని చెప్పి మళ్ళీ ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్ళిపోయాడు.

మరో పది నిమిషాలకు సీతమ్మగారు, హేమ హాస్పిటల్‌కు చేరుకున్నారు. శంకరం గారి తల్లి మాత్రం ఇంటివద్దనే ఉంది. ఆవిడకు ప్రమాదం గురించి తెలియదు. జరిగినది విని సీతమ్మగారు పెద్దగా దుఃఖించడం మొదలు పెట్టారు. హేమ మాత్రం ధైర్యంగానే ఉంది. తల్లిని ఊరడిస్తోంది.


మరో అరగంటకు డాక్టర్ వచ్చి శంకరం గారిది 'ఎబి' నెగెటివ్ గ్రూపు రక్తమని, అది అరుదైన గ్రూపు కావడం వలన హాస్పిటల్‌లో కావాల్సి నంత రక్తం లేదని, ఏదైనా బ్లడ్ బ్యాంకు నుండి రక్తాన్ని తెమ్మనమని, అది కూడా చాలా త్వరగా తేవాలని తొందర పెట్టాడు. అదృష్టవశాత్తు నాది శంకరంగారిది ఒకే గ్రూపుకు చెందిన రక్తం కాబట్టి నా రక్తం తీసుకోమని డాక్టరు గారికి చెప్పగానే వెంటనే నా రక్తం పరీక్ష చేయించి, అది సరిగా ఉందని నిర్ధారణ చేసుకుని నా రక్తం తీసుకున్నారు. వెంటనే కావలసినంత రక్తం ఎక్కించటంతో శంకరం గారికి ప్రాణగండం తప్పింది. సీతమ్మగారు, హేమ ఎంతో ఆనందపడి పదేపదే నాకు కృతజ్ఞతలు చెప్తుంటే, తోటి మానవునిగా శంకరంగారికి రక్తదానం చెయ్యడం నా ధర్మమని, దానికి నన్ను ఎక్కువగా పొడగవద్దని బ్రతిమాలుకున్నాను.

శంకరంగారు పెద్ద ప్రమాదం నుండి బయట పడినందుకు మాకెంతో ఆనందం కలిగింది. కాని, ఆయన తల్లి శారదమ్మగారు చేసిన అఘాయిత్యం మమ్మల్నందరిని కుదిపి వేసింది. శంకరంగారికి నా రక్తం ఎక్కించారన్న వార్త విన్న శారదమ్మ తన కొడుకు నా రక్తంతో అంటరానివాడిగా మారిపోయాడని గోలచేస్తూ, వంటింటి తలుపు వేసుకుని, వంటి మీద కిరసనాయిలు పోసుకుని, ఒక్క అగ్గిపుల్లతో ఆత్మహత్య చేసేసుకుంది. తన తల్లి మరణం కన్నా, ఆమె మరణాన్ని తెచ్చుకున్న తీరు శంకరంగారిని ఎక్కువగా బాధపెట్టింది. తన కన్న కొడుకు మరణశయ్య నుండి తిరిగి వచ్చాడని సంతోష పడవలసిన సమయంలో ఆమె తన ఛాందసవాద భావాలకే ఎక్కువ విలువనిచ్చి తన చేతులతో తన జీవితానికి అంతం పలికిందని శంకరంగారు చాలా రోజుల వరకు బాధపడుతూనే ఉన్నారు.

కాలచక్రం మనుషుల కష్టసుఖాలతో నిమిత్తం లేకుండా అవిరామంగా తిరుగుతూనే ఉంటుంది.

అప్పుడే శారదమ్మగారు పోయి ఆరు నెలలు కావస్తోంది. హేమ ఎప్పటిలాగే మా ఇంటికి వస్తూ పోతూనే ఉంది.

క్రమక్రమంగా హేమను నా దానిగా చేసుకోవాలన్న ఆశ నాలో పెరుగుతూ వచ్చింది. శంకరంగారికి కులాల మీద నమ్మకం లేదు. హేమ కూడా తండ్రికి తగ్గ కూతురనిపించుకుంది ఈ విషయంలో. కులాంతర వివాహాలను తన సంభాషణలో ఎప్పుడూ ప్రోత్సహించేది. సీతమ్మగారు కూడా పైకి తన అభిప్రాయాలు వెలిబుచ్చకపోయినా నేను హరిజనుడనని ఎన్నడూ నన్ను చిన్నచూపు చూడలేదు. శారదమ్మగారు పోయిన తర్వాత



# (గళ్ల) నుడి కట్టండి!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | | | 3 | |
| 4 | | | | 5 | | |
| 6 | | | | | | 7 |
| | | | 8 | | 9 | |
| | 10 | 11 | | | | |
| 12 | | | | 13 | 14 | |
| 15 | | | | | | |

**పజిల్ చేరవలసిన తేదీ**
**31-01-2004**
**అన్ని సమాధానాలు సరిగ్గా రాసిన వారిలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి 5 గురికి రూ. 75/- చొప్పన అందచేస్తాము**

## ఆధారాలు:

కూర్పు : గుమ్మా ప్రసాదరావు

### అడ్డం

1. ఇది నిప్పు లాంటిది అనుట సత్యమే
3. 4 నిలువులో గమనించండి. బజారుకి దీన్ని తోడు తీసుకువెళ్తాము
5. వైద్యుడు రోగికిచ్చేది
6. బహుకాలము
9. చరాచర జగత్తులో రాజ సంబంధి
10. సున్న యొక్క చుట్టుకొలత
13. జగత్తుకి గతి తప్పదు
15. గడబిడ వంటిదే, అల్లరి

### నిలువు

2. కొంగ కూడా ఇది చేస్తుంది
3. పసందు అయిన ఇరుకు వీధి
4. దిన వార పత్రికల్లో సంపుటితో పాటు వచ్చే అంశం
7. బృహస్పతి
8. సన్నిధికన్నా సుఖమైనది ధనము
11. బిచ్చగాడు తిరగబడ్డాడు
12. ఇది లాగితే డొంకంతా కదులుతుంది
14. ఆంజనేయుని ఆయుధం

ఈ క్రింది కూపన్ పూర్తిచేసి దీనిని మీ జవాబుతో జతపర్చాలి.

పేరు
..............................................................

చిరునామా.....................................................

..............................................................

..............................................................

పిన్‌కోడ్ : | | | | | |

**07-01-2004 (గళ్ళ) 'నుడి కట్టండి'కి లాటరీ పద్ధతిలో ఎంపికైన విజేతలు**

1. సి.హెచ్. కావ్య, నల్లజెర్ల
2. ఎన్. ముకుందరావు, బాపట్ల
3. వి. మల్లేశంగౌడ్, సంగారెడ్డి
4. ఎం. కాత్యాయని, యనమలకుదురు
5. కె. సుందరరామయ్య, వెంకటగిరి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ఇ | సు | ము | | ఉ | ల్లి |
| కం | | ర | | అ | ల్లం | |
| దు | ప్ప | టి | | | | గు |
| కం | | | నూ | | కొ | మ్మ |
| | మ | వ | లు | | | పా |
| కొ | | ర | | ప | గ | లు |
| స | మ్మ | ద | ము | | జం | |

నాకు ఆవిడే ఆదరణతో భోజనం వడ్డించేది. పైగా ఆవిడకు శంకరంగారి మాట వేదవాక్కు. అందువల్ల హేమను నాకిచ్చి పెళ్ళి చేయడానికి ఆమె తల్లిదండ్రులకు ఎట్టి అభ్యంతరమూ ఉండదని నాలో ప్రగాఢమైన నమ్మకం కుదిరింది.

కాని, హేమతో ఎంత పరిచయం పెంచుకున్నా నా మనసులోని మాటను ఎన్నడూ ఆమెకు డైరెక్టుగా చెప్పలేకపోయాను. హేమ కూడా తప్పక నేనున్న పరిస్థితిలోనే ఉందన్న నమ్మకం నాకు కలిగింది. మా ఇద్దరికి శాస్త్రపరంగా పెళ్ళి అవ్వకపోయినా, మేము భార్యాభర్తలుగా కాపురం చెయ్యకపోయినా, గత సంవత్సర కాలం హేమ తక్కిన అన్ని విషయాల్లోనూ నాకు సహధర్మచారిణిగానే ప్రవర్తిస్తున్నది. ఆమె చేష్టలతో, మాటలతో నాకు భార్య కావాలన్న వాంఛను ఎప్పటి కప్పుడు తెలియజేస్తూనే ఉన్నది. అందుచేత నా ప్రేమను ఆమెకు తెలియజేయడానికి మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను.

ఇలా ఉండగా ఒక ఉదయం శంకరం గారింటికి చుట్టాలు వచ్చారు. హేమ చిన్న పిన్ని, బాబాయి విజయవాడ నుండి చుట్టం చూపుగా వచ్చారు. హేమ ఆ వేళ సాయంత్రం వాళ్ళ పిన్ని పది నెలల కూతురును మా ఇంటికి తీసుకునివచ్చింది. చంటిపిల్ల బొద్దుగా, తెల్లగా ఎంతో ముద్దుగా ఉంది.

హేమ కిలకిలా ఎప్పటిలాగా నవ్వుతూ "చూడు గోపాలం! మా సుధ ఎంత ముద్దుగా ఉందో కావలిస్తే ముద్దు పెట్టుకో దీన్ని" అంటూ తన చంకలో వున్న పిల్లను నాకు దగ్గరగా తీసుకుని వచ్చింది. సుధను రెండు బుగ్గల మీద సుతారంగా ముద్దు పెట్టుకున్నాను. అంతట్లో నాకేమైందో తెలియదు. నాలో హేమ మీద ఉన్న ప్రేమ, అనురాగం ఒక్కసారి పెల్లుబికాయి అనుకుం టాను. హేమని గట్టిగా బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాను. మరుక్షణం నేను అనుకోకుండా చేసిన పనికి నిశ్చేష్టుడ నయ్యాను.

హేమకు కోపం వచ్చిందేమోనని మనసులో దిగులు పడ్డాను. గుండె వేగంగా కొట్టుకుంది. కానీ, అటువంటిదేమీ జరగలేదు. హేమ కిలకిలా నవ్వింది. "పో! చిలిపీ!" అంటూ నా బుగ్గమీద ఒక చిటికె వేసింది. మరో పది నిమిషాలు సుధతో ఆడుకుని, ఏమీ జరగనట్లే నవ్వుతూ నాకు టాటా చెప్పి వాళ్ళ ఇంటికి వెళ్ళిపోయింది.

**(మిగతా వచ్చే సంచికలో)**